# చీకట్లో హరివిల్లు

**కటువకొలను సదానంద**

ఆమెకోటానికొచ్చిన అద్దాల పాపలా అక్కా అక్కా అంటూ నీడలా వెంట తిరగటానికి తంటాలుపడిన సూర్యప్రకాశ్ తో పెళ్లిపెళ్లి అంటూ కిర్రాడిపోయేలా అల్లుకుపోయే సినిమా హీరో లక్షణాల్ని మొట్ట మొదటిసారిగా వీక్షించి విస్తుపోయింది కృష్ణవేణి.

ఆ ఇంట్లో బ్రాస్లి ఒకటి. సూరి ఒకటి కాను బ్రాస్లి అయితే గారాలు కుక్క. సూరి ఎదురింటి వాళ్ళ ఎదిగొచ్చిన కొడుకు. కుటుంబ స్నేహాల ప్రాతిపదికగా అమరిన ఈ రంగస్థలం పైన చనువుగా నడయాడుతూ, వంటింట్లో జరిగే మహాయజ్ఞాలలో హవిర్భాగాలను అందుకుంటూ సినిమాలూ పత్రికలూ నవలలూ వ్యాధులూ, పెళ్ళిళ్లూ ప్రయాణాలూ చీరలూ నగలూ, ఒక్కటేమిటి. ఆడవాళ్ళకు అభిరుచిలేని విషయమంటూ లేకుండా గంటలతరబడి కబుర్లాడుతూ, దాపరికం లేకుండా ఇంటి సంగతులు కలబోసుకుంటూ, కడగొట్టు తమ్ముడిలా కలుపుగోలుగా మసలుకుంటున్న సూరి రెండు మూడు రోజులుగా వంటింట్లో కొచ్చి కృష్ణవేణి కళ్ళు మూయడమేమిటి. గడిగుమ్మాం కడ్డంగా నుంచుని ఆమెను లాగడమేమిటి - ఇదంతా చోద్యంగాకపోతే మరేమి ?

అవతలి వీధిలో అప్పల్నాయుడుగారబ్బాయి రెడ్డెప్ప వెలరోజుల క్రితం ముందు వసారాలో కూర్చుని ముంతమామిడిపప్పు నములుతూ మూట విప్పి ముందర పెట్టిన విశేషాన్ని నెమరువేసుకుంది కృష్ణవేణి.

"అక్కా ! ఈ సూరిగాడు దొంగవెధవ ! వాణ్ణి ఎంత దూరంలో పెట్టాలో అంత దూరంలో పెట్టు !"

"ఏం రెడ్డెప్పా ? సూరి మంచోడే కదా ? మీకేమన్నా విరోధాలొచ్చాయా ?"

"విరోధమేముండిలే ! మంచోడు మంచోడంటున్నావు. వాడి మంచితనం నీకేం తెల్సు ?"

"నీకు తెలిస్తే చెప్పరాదా మరి ?"

"నిన్ను గురించి నువ్వు చెడ్డగా అనుకోనంటే చెప్తా !"

"అనుకోన్లే !"

"మేము తరుచూ తాగేది లేదనుకో. సినిమాల్లో పనిచేసే జయదేవన్నాదొచ్చారు కదా మెడ్రాస్ నుంచి. చిన్న మందు పార్టీ యిచ్చాడు. నేనూ, మదనా, కిచ్చా, సూరి ! వాళ్ళెంతా విస్కీ. నేను మాత్రం బీరే అందరికీ బుర్రలు తిరిగిపోయాక. 'ఒరే ! మీరంతా ఎవర్ని ప్రేమిస్తున్నారో ప్రమాణంజేసి చెప్పండి !' అన్నాడు జయదేవన్న. మణిమంతు డాక్టర్ కూతురు మణిమాలను మనసులోనే ప్రేమిస్తున్నానన్నాడు కిచ్చా. 'మనసులో ఏమ్మిటా, నేను అబ్బయ్య మామ కూతురు సుబ్బలక్ష్మిని మబ్బులోనే ప్రేమించేశాను' అన్నాడు మదనా. ప్లీజ్, నా సంగతి మాత్రం అడక్కు. వీడు-ఈ వెధవ- సూరిగాడు ఎవర్ని ప్రేమిస్తున్నాడని అడగవేం ?"

"ఎవర్నటా ?" అంది కృష్ణవేణి నవ్వుతూ.

"ముగ్గుర్ని గురించి చెప్పాడు. సీతాపతి బాబాయ్ పెళ్లాం గీతాంజలి. రామ్మూర్తి బావ పెళ్ళాం రమణకుమారి. మూడో మనిషిని గురించిమాత్రం వాడి ఆగిపోయేవాడా వాగాడు. పాలరాతి బొమ్మట. నవ్వితే నవరత్నాలు రాల్తాయట. నడిస్తే నెమలిట. పలికితే పాలగోరింకట. కట్టుకున్నోడి భాగ్యమే భాగ్యమట ! 'మనసులోనే ప్రేమించావా, మబ్బులో గూడానా ?' అని అడిగాడు మదనా. 'ఛీ ఛీ ! నేనంత నీచుణ్ణా ? మై లవ్ ఈజ్ ప్యూర్ ! దే ఆర్ మై సిస్టర్స్ !' అన్నాడు వీడు. 'ఒరే సూరీ ! ప్యూర్ అనకురా. పూర్ అను' అంటూ జయదేవన్న నవ్వి, 'కాదురా ! నువ్వు వాళ్ళిండ్లకుపోతూ వస్తూవుంటావు అక్కా అక్కా అంటూ వాళ్ళు పెట్టింది తింటూ వుంటావు. భేదం లేకుండా వాళ్లు నీ పక్కన కూర్చుంటూ వుంటారు. నీ కంటే పెద్ద వాళ్ళు, మొగుడూ పిల్లలూ వున్న వాళ్లు అలాంటి వాళ్ళని ప్రేమిస్తున్నానని చెబుతున్నావే, నీకు సిగ్గులేద్రా ? ఛీ ఛీ !' అంటూ చీవాట్లు పెట్టాడు. 'మరి ప్రమాణంచేయించుకున్నావుకదా, మనసులోమాట చెప్పకపోతే ఎట్లా ?' అంటాడక్కా వీడు !"

కృష్ణవేణి పగలబడి నవ్వుతూ 'ఇదంతా నిజమే నంటావా రెడ్డెప్పా ? గీతాంజలి, రమణి, మరి ఆ మూడో పాలరాతి బొమ్మ ఎవరో చెప్పనేలేదే ?" అంది.

"ఇంకెవరు ? నువ్వే !"

కృష్ణవేణి నవ్వు ఆగిపోయింది. 'నీ కింకేం పన్లేదు రెడ్డెప్పా ! ఫ్రెండ్స్‌మీద ఎప్పుడూ ఏదో ఒకటి చెబుతుంటావు. చాలుగానీ, పోయిక !" అంటూ అతడికి కాఫీ యిచ్చి సాగనంపిందామె.

ఇప్పుడా ప్రసు సు ర్తుచేసుకుంటుంటే, రెడ్డెప్ప చెప్పిన మాటలన్నీ నిజమే కాబోలు ననిపిస్తున్నది.

ఆ సాయంకాలం బ్రూస్లీలాసరాసరి వంటింట్లో కొచ్చాడు సూరి. 'మీ ఆయనున్నాడా ?' అంటూ కన్నెగరేశాడు. అతడి వెకిలితనాన్నిప్పుడు సహించలేకపోతోంది కృష్ణవేణి. ఇదివరకసా అక్కా అంటూండేవాడు. ఇప్పుడా పిలుపే లేదు.

"మందీ కెళ్ళినట్టున్నారు. ఆయన్తో పనుందా"

"ఆయన్తో పనేముంటిలే !" అంటూ వాలుచూపు విసిరాడు సూరి. 'మ్మ్ ఎప్పుడు బిజిలీ" అంటూ తొలినాటి ప్రేమికుడిలా నిర్భయంగా కన్ను కలిపాడు.

ఆ సంబోధన విని ఉలికి పడింది కృష్ణవేణి. భిజిలీ అన్నది తన మొగుడు మాత్రమే పిలుచుకునే ముద్దు పేరు.

"ఏమిటి సూరీ ? నీకేమన్నా పిచ్చెక్కలేదు గదా ? మళ్ళీ ఎప్పుడంటున్నావేమిటి ? మీ వాళ్ళు నిన్ను ఏ డాక్టర్కైనా చూపించారా లేదా ?

"మైగాడ్ ! ప్రపంచంలో అర్థంకానిదేదైనా అది ఆడకొక్కటేనని అందుకే అన్నారేమో ? ఏమీ జరగనట్లుఈనంగనాచితనమేమిటి ? నన్నుడికించకు బాబూ, చచ్చిపోతాను"

కృష్ణవేణికి ఏదో వాలనిపించింది. "సూరీ ! ఏమిటి అర్థంపర్థం లేని మాటలు"

"ఆదివారం రాత్రి జరిగిందంతా మరిచిపోయినట్టు మాట్లాడతావెందుకూ ? ఇంట్లో వాళ్ళు పసికడతారనేనా నీ భయం ? మరేం పరవాలేదులే ! గుట్టూ గోప్యం నాకూ తెలుసు !

వాడికి పోయింది కృష్ణవేణి. వెలవెలబోతున్న ముఖంతో "ఏం జరిగింది ఆదివారం రాత్రి" అని అడిగింది.

సూరి చిరుకోపంతో ఆమె వైపు చూశాడు.

"సరేలే ! ఏమీజరగలేదు. ఆ రోజు అర్ధరాత్రి తరవాత నేను నీగదిలోకి రాలేదు. నీ మంచంపైన పడుకోలేదు.

నిన్ను తాకనే లేదు. నువ్వు నన్ను కావలించు

**అతడి దుర్బుద్ధి బయట పడటంతో బాటు, తను పొందు కోసం తగని సాహసం కూడా చేశాడని తెలుసుకోగానే కృష్ణవేణికి ఒళ్ళు మండిపోయింది. చాచి లెంపకాయ కొడదామనిపించింది. కోపాన్ని నిగ్రహించుకుంది....**

కోనేలేదు. అసలేమీ జరగలేదు. అదంతా కల! అంతేనంటావా?"

ఆ మాటలు వింటూ కొయ్యబారిపోయింది కృష్ణవేణి.

ఆదివారంనాటి మధ్యాహ్నం 'అక్కా' అంటూ ఇంటికొచ్చాడు సూరి. 'అబ్బబ్బ ఈ పార్టనర్స్‌తో వేగటం నావల్లకాదు బాబూ! సినిమాథియేటర్‌లో షేర్ హోల్డర్లమంటూ లాభాల్లో వాటాలు పంచుకోటానికైతే ఎగబడివొస్తారు గానీ. ఒక్కడూ ఒక్కపని చెయ్యడు గదా? అన్నిటికీ నేనే! భారతీ ఫిలింస్ వాళ్ళతో మాట్లాడి. చార్ట్ సాధించుకొచ్చేసరికి ఈ ఎండల్లో నా తల వెయ్యి ఒ ప్పు లై పో తు ం ద ను కో అక్కా!! ఎట్లాంటి పిక్చరో తెలుసా? ఆహా! ఒక్కొక్కటీ ఒక్కొక్క కోహినూర్! జలజల జలజలా కనకవర్షం కురపకపోతే అప్పుడడుగు" అంటూ సోఫాలో చేరగిలబడి. టీపాయ్‌మీద కాళ్ళు పారజాపాడు. కృష్ణవేణి ఫ్రిజ్‌లోనుంచి తెచ్చిపెట్టిన ఐస్‌క్రీంను నాజూగ్గా జుర్రుకుంటూ. "ఇంటిలో ఎవరూ లేరేమిటక్కా? ఎక్కడి కెళ్ళారంతా?" అని అడిగాడు.

దూరపు బంధుపులింట్లో పెళ్ళంటూ వెల్లూరు వెళ్ళారాయన. మామయ్యేమో. వ్యాపార విష



యంగా బెంగుళూరు వెళ్ళారు"

"మరైతే, డాలీ ఎక్కడ?"

డాలీ ఆమె ఏడేళ్ల కూతురు.

"అదికూడా మంకుపట్టుపట్టి వాళ్ల డాడీతో వెళ్ళింది అసలు నాకు ఒళ్లు బాగుండివుంటే నేను కూడా ఆయనతో వెళ్ళివుండాల్సింది ఈలంకం ఇంట్లో ఈ రాత్రికిక ఒంటిగా పడుకోవాల్సిందే పని మనిషిని పిలిచి పడుకోమనొచ్చు గాని దాని మొగుడు సణుక్కుంటాడు తోడుగా బ్రూస్లీ వున్నాడులే"

"ఏమక్కా నీ ఒంటికి?"

"వేవిళ్ళతో చస్తున్నా. అన్నీ చెప్పాలి నీకు"

"అలాగా? ఒంటరిగా ఎలావుంటావ్? రాత్రికి నేనొచ్చి తోడు పడుకుంటాన్లే"

"అలాగే వొచ్చి పడుకో. నాకూ కాలక్షేపంగా వుంటుంది"

మరికాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ. "మీ అక్క రేపు వెళుతున్నదటగా?" అంది కృష్ణవేణి.

"ఎవరు? పార్వతా? అదెప్పుడొస్తుందో ఎప్పుడుపోతుందో నాకేం దెలుసు?"

"పండగంటూ వొచ్చి ఇన్నాళ్ళుండిపోయిందేమిటి సూరీ?"

"అక్కా! కొందరిమాటంటే నాకు ఒళ్ళుమంట. పెళ్ళయి యిన్నేళ్ళయింది కదా. ఉన్నది ఒక్క ఆడపిల్లేనంటూ ఇల్లంతా దోచిపెట్టేస్తోంది మా అమ్మ. ఎంత పెట్టినా దానికి ఆశ తీరదు. ఏదో సాకు పెట్టుకుని చీటికీ మాటికీ రావటం. వొచ్చిన ప్రతిసారీ చీరెలూ సారెలూ అంటూ మూట గట్టుకుపోవడం బతికినంత కాలం యిదే వరస. ఐ డోంట్ లైక్ సచ్ విమెన్. అసలది వుందా లేదా అని నేను పట్టించుకోను తెలుసా?"

సూరి లేచి వెళ్ళిపోతూ అన్నాడు. "సెకండ్ షో బుకింగ్ క్లోజ్ అయినతర్వాత వొస్తానక్కా"

ఆ రాత్రి పదకొండు గంటలకొచ్చాడతను. హాల్లో అతనికి పడకవేసి. నిద్రకళ్ళతో తాను గదిలోకి వెళ్ళి పడుకుంది కృష్ణవేణి. అంతకుమించి ఆమెకేమీ తెలియదు సూరి తన మంచంమీదికి చేరడమేమిటీ, తాను అతణ్ణి కావలించుకోవడమేమిటీ? ఇదేం గ్రహచారం? ఏదో జరిగింది. అకటా వికటం.



అతని దుర్బుద్ధి బయట పడటంతోబాటు, తను దేనికోసం తగని సాహసం కూడా చేశాడని తెలుసుకోగానే, కృష్ణవేణికి ఒళ్ళు మండిపోయింది. రాతి లెంపకాయ కొడదామనిపించింది. అయినా, కోపాన్ని నిగ్రహించుకుంటూ "చీకట్లో ఎంతపని చేశావు సూరీ. నువ్వు చేసిన పాడుపని పశువు కూడా చెయ్యదు" అంది.

"నీకు యిష్టం లేకపోతే, అడ్డు పెట్టలేదేం మరి?"

"ఛీ! ఏం మనిషివి నువ్వు? నోరు జాగ్రత్త! ఆ రాత్రి గదిలోకి నువ్వొచ్చిందీ వెళ్ళిందీ, నాకేం తెలుసు? ఒంటిగంటకనుకుంటాను. మెలుకువొచ్చింది. లేచి చూస్తే, కరెంటుపోయింది. ఫ్యాను తిరక్కపోతే నాకు నిద్రపట్టదు-ఉక్కకు తట్టుకోలేక డాబామీదికెళ్ళిపోయి గంటసేపు వెన్నెల్లో పచార్లు చేస్తూ వుండిపోయాను. ఆ సమయంలో నువ్వు గదిలోకొచ్చివుంటావు"

ఆశ్చర్యంతో తెరుచుకుపోయిన సూరినోట్లో ఈగ దూరింది "అయితే, గదిలో మనిషెవరు?"

"వొద్దులే, చెప్పకుండా వుండటమే మంచిది. తట్టుకోలేవు"

"నెత్తిమీద పిడుగు పడదు కదా. పరవాలేదు. ఎవరో చెప్పు"

"పిడుగే! ఆ రోజు నువ్విక రావేమోనని, మీ అక్కను తోడు తీసుకొచ్చి గదిలో పడుకున్నాను. ఆ తరువాతే నువ్వొచ్చావు. అప్పటికే ఆవిడ నిద్రపోయింది"

నెలరోజుల తర్వాత ఒకనాటి సాయంకాలం మేట్నీ వదిలిన కాసేపటికి డాలీ ఇంటికొచ్చింది. "అంకుల్! మమ్మీ నిన్ను రమ్మంటోంది" అని చెప్పి, త్వరగా తిరిగి వెళ్ళిపోయింది. వెళ్ళాలనిగానీ, వెళ్ళకూడదనిగానీ ఏదీ అనుకోకుండా మెదడు మొద్దుబారినట్లుగా వుండిపోయాడు సూరి. రెండు నిమిషాల తర్వాత స్వయంగా కృష్ణవేణి గుమ్మందాకా నడిచివచ్చి. "సూరీ! ఒకసారి యిలా వొచ్చిపో" అని కేక వేసింది.

సూరి లేచి ఆమె వెనకే నడిచాడు. హాల్లోకి వెళ్ళాక, "కూర్చో" అని చెప్పి వంటింట్లోకి వెళ్ళిందామె.

వంటింట్లో మరో ఆడగొంతు "ఇకనేను వెళ్ళొస్తా కృష్ణవేణీ బస్సెళ్ళిపోతుంది"

వెళుదువులే కమలమ్మా. ఏమంత తొందర? ఆరుగంటలకు కదా బస్సు? ఇదిగో, ఈ పకోడీలు తీసుకెళ్ళి ఆ అబ్బాయికి పెట్టు" అంటోంది కృష్ణవేణి.

సదరు కమలమ్మ ప్లేటు తెచ్చి సూరిముందర పెట్టి ఓరగా చూసింది. ఆమె తెల్లచీర కట్టుకుంది. వితంతువు. ముప్పై ఏళ్ళుంటాయి. లోపలికి వెళ్ళిపోయిందామె.

కృష్ణవేణి మళ్ళీ పురమాయించింది "ఈ కాఫీ పట్టుకెళ్ళు కమలమ్మా"

కమలమ్మ కాఫీ తెచ్చిపెట్టింది. ఆమె వెనకే కృష్ణవేణి హాల్లోకి వచ్చింది. కమలమ్మ సిగ్గుతో ఒదుగుళ్ళుపోతూ, "ఇకనే వెళుతున్నానమ్మా" అంటూ గుమ్మం దాటుకుంది.

వీధిలోనుంచి ఇంట్లోకొచ్చిన డాలీ "అంకుల్! పకోడీ అలాగే వుంది. తినవేం?" అంది

"నాకొద్దు డాలీ" అన్నాడు సూరి కీచు గొంతుకతో.

"డాలీ! వెళ్ళి ఆడుకో!" అంది కృష్ణవేణి. డాలీ వెళ్ళిపోగానే: ఆమె సూరి ఎదురుగా వొచ్చి కూర్చుంది. బ్రూస్లీ తోకాడిస్తూ వచ్చి, ఆమె కాళ్ళ దగ్గర తలా కాళ్ళూ ముడుచుకుని పడుకుంది.

"ఆమెది మా వూరే" అంది కృష్ణవేణి.

"ఎవరిది?"

"ఇందాకా వుండి వెళ్ళింది కదా. ఆ కమలమ్మదే. ఇవాళ మేట్నీ కెళ్ళాను తనుకూడా మేట్నీకొచ్చింది. బాగానే వుంది కదూ"

"ఏం సినిమా? నేను చూళ్ళేదు"

"సినిమా కాదు కమలమ్మ"

"ఎలావుంటే నాకెందుకూ?"

"బాగ్లే! ఎలావుంటేనేం. చీకట్లో చిందులేసే వాడికి?"

సూరికి కోపం వచ్చి చటుక్కున తలపైకి ఎత్తాడు

"రోషానికేం తక్కువలేదు. అదిదెవరనుకున్నావ్? నీ ప్రియురాలు"

"నాతో పరాచికాలాడటానికేనా రమ్మన్నది?"

"ఛోడీ! నీతో నాకేం పరాచికాలు? ఆ రోజు మొదటి ఆటచూసి ఇక్కడికొచ్చి పడుకుంది ఈ కమలమ్మే. మీ అక్కకాదు నిన్ను ఏడిపించటానికి అబద్ధమాడాను"

నల్లగా మాడిపోయివున్న అతని ముఖంలోకి కొత్త నెత్తురు ఉరుకులతో వొచ్చిపడింది. జీవం పోసుకున్న అతడికళ్ళు తటుక్కున మెరిశాయి ఇన్నాళ్ళూ మాటలు పెగిలిరాక పూడుకుపోయిన అతడిగొంతు కొత్త రికార్డులా కువకువలాడింది.

"ఎందుకలా అబద్ధం చెప్పావ్? ఈ నెలరోజులూ ఎంత యమయాతన పడ్డానో తెలుసా? ఒకవేళ నేను ఆత్మహత్య చేసుకునివుంటే ఏమైవుండేది?..." అన్నాడు నిష్ఠూరంగా.

"నాకు తెలుసు, నువ్వు అంత పరువైన పని చెయ్యలేవని! నీకు నేనొకటీ, మీ అక్కొకటీ కాదు గదా? నాతో సరసాలాడదామనుకున్నవాడివి-మీ అక్కతో సరసాలాడితే మాత్రం చచ్చిపోతావా?"

చచ్చిన ఎలుకలా దప్పున కిందపడి చప్పున ఆమె కాళ్ళు పట్టుకున్నాడు సూరి. "అక్కా నాకు బుద్ధొచ్చిందక్కా! ఇక నిన్నెప్పుడూ ఆ దృష్టితో చూడను నన్ను క్షమించక్కా!" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు.

"చాల్లే ఆ సినిమా డైలాగులు! నన్ను అక్కా అనకు. అలా పిలిచే అర్హతను నువ్వెప్పుడో పోగొట్టుకున్నావు ఆ అర్హతలు నీకంటే ఎక్కువగా మా బ్రూస్లీకున్నాయి కాళ్ళొదిలిపెట్టు. ఇంకెప్పుడూ ఈ యింట్లోకి రాకు!" అంటూ చివ్వుక్కున పైకి లేచింది కృష్ణవేణి.

ఆ ఇంటిగేటు దాటుకుని ఒక్కక్షణం వీధిలో నిలబడ్డాడు సూరి. తన లైంగికానందం అక్కతో కాదన్న సంతోషం. అక్కకంటే ఎక్కువగా అభిమానించే ఒక గొప్ప స్నేహితురాల్ని పోగొట్టుకున్నాను కదా అన్న ఆవేదన. అభాసుపాలైపోయాను కదా అన్న లజ్జ. ఆనాడు చీకటి కడుపులో తన కౌగిట్లో కరిగిపోయింది ఈ కమలమ్మేనా అన్న ఆశ్చర్యం. ఈ పూటకు సద్దాన్ని గాలించేసుని ఇప్పుడా రేపా అన్న ఆలోచన. కొళాయి దగ్గర కుమ్ములాడుకునే ఆడమూకలా అన్నీ ఆ ఒక్కక్షణంలోనే! ✽

సరదా

-ఎస్. రవిశంకర్

